**ఉమ్మడి పత్రికా ప్రకటన: ఉగ్రవాద నిరోధం (JWG-CT) పై భారతదేశం-జర్మనీ జాయింట్ వర్కింగ్ గ్రూప్ యొక్క 10వ సమావేశం**

నవంబర్ 28, 2025

ఉగ్రవాద నిరోధం పై భారతదేశం-జర్మనీ జాయింట్ వర్కింగ్ గ్రూప్ యొక్క 10వ సమావేశం 27 నవంబర్ 2025 నాడు న్యూఢిల్లీలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ (ఉగ్రవాద నిరోధం) డాక్టర్ వినోద్ బహాడే మరియు ఐక్యరాజ్యసమితి మరియు జర్మనీ ఆయుధాల నియంత్రణ, అంతర్జాతీయ వ్యవస్థ యొక్క డైరెక్టరేట్-జనరల్, డైరెక్టర్ శ్రీ కొన్రాడ్ ఆర్జ్ వాన్ స్ట్రాసెన్‌బర్గ్ సహ-అధ్యక్షత వహించారు.

2. సరిహద్దు ప్రాంత తీవ్రవాదంతో సహా అన్ని రూపాలు మరియు ప్రకటనలలోని తీవ్రవాదాన్ని, భారతదేశం మరియు జర్మనీ అన్ని విధాలుగా స్పష్టంగా ఖండించాయి. 22 ఏప్రిల్ 2025 నాడు పహల్గాం, జమ్మూ & కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ఇరు పక్షాలు తీవ్రంగా ఖండించాయి.

3. అంతేకాకుండా, ఇటీవల 10 నవంబర్ 2025 నాడు ఎర్ర కోట, న్యూఢిల్లీ దగ్గర జరిగిన ఘోరమైన ఉగ్రవాద సంఘటనను కుడా ఇరు పక్షాలు ఖండించాయి, ఆ దాడిలో ఎంతో మంది అమాయక  పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

4. తమ దేశాలు, ప్రాంతాలలోని బెదిరింపు అంచనాల పై మరియు ప్రపంచ సవాళ్ల  గురించి ఇరుపక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి. ఉగ్రవాద వ్యతిరేక పోరాటానికి సంబంధించిన ఉగ్రవాద విధానాలు మరియు ముఖ్యమైన అంశాల గురించి కూడా వారు చర్చించారు. ఇందులో ఆన్‌లైన్‌లో ర్యాడికలైజేషన్‌ను నివారించడం, కొత్త మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఉగ్రవాద ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం యొక్క ప్రభావాలు, తీవ్రవాదానికి ఆర్థిక నిధులు అందకుండా నిరోధించడం, సామర్థ్యాన్ని పెంపొందించడం, న్యాయ సహకారం మరియు ఉగ్రవాదులు మరియు ఉగ్రవాద సంస్థల హోదా పై  మార్పిడి వంటి కొత్త సవాళ్లు కుడా ఉన్నాయి.

5. ఐక్యరాజ్యసమితి, గ్లోబల్ కౌంటర్ టెర్రరిజం ఫోరం, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్, మరియు నో మనీ ఫర్ టెర్రర్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ వంటి బహుపాక్షిక వేదికలలో సహకారాన్ని బలోపేతం చేయడానికి తమ నిబద్ధత పై ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి. ఇరు పక్షాలు ఉగ్రవాద నిరోధక సహకారాన్ని బలోపేతం చేయడానికి మార్గాలను అన్వేషించాయి మరియు భవిష్యత్తు సహకారం అవసరమైన రంగాలను కూడా గుర్తించాయి.

6. ఉగ్రవాద నిరోధం పై జాయింట్ వర్కింగ్ గ్రూప్ యొక్క తదుపరి సమావేశాన్ని జర్మనీలో పరస్పర సౌకర్యవంతమైన తేదీన  నిర్వహించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.

న్యూఢిల్లీ

నవంబర్ 28, 2025